# న్యాయం అందరికీ ఒక్కటే...

యం. ఉమామహేశ్వర రావు

కారు తలుపును సుతారంగా మూస్తూ చిర్నవ్వుతో ప్రక్కనే నించున్నారు వెంకట్రావు మాష్టారు. ఆయన ప్రక్కనే ఆయన అర్థాంగి పార్వతమ్మగారు నించుని కారులోని రంగనాథంగార్కి మరోసారి నమస్కారం చేసింది.

"వెళ్ళొస్తాంరా! వెంకట్రావ్! వెళ్ళగానే ఓ వారం రోజుల్లోనే పురోహితుడితోకూడ మాట్లాడి పూర్తి వివరాలతో నీకు ఉత్తరం వ్రాస్తాను ..." చిర్నవ్వు ముఖంమీద కదలాడుతుండగా అన్నారు రంగనాథం. ప్రక్కనే కూర్చున్న తులసీదేవికూడ ముఖంమీద చిర్నవ్వు పులుముకుంది.

కారు కదిలింది.

దుమ్ము, ధూళితో నిండివున్న ఆ చిన్న రోడ్డుమీద నుంచి 'రయ్'మంటూ దూసుకుని పోతున్న ఆ నీలిరంగు కారుకేసి కన్నార్పకుండా క్షణంసేపు చూసి దీర్ఘంగా నిట్టూర్పు వదిలారా దంపతులు.

కారు ఊరి మలుపు తిరిగి, కనుమరుగైంది.

వీధిలోంచి యింట్లోకి వచ్చేరు వెంకట్రావు మాష్టారు. ఆయన మనస్సులో విడీవిడని చిక్కు సమస్య ఏదో కదలాడుతోంది. వెనకగానే వచ్చిన పార్వతమ్మ భర్తను కదిపింది.

"వాళ్ళు మనమ్మాయిని ఇష్టపడ్డారంటారా ?! ..."

ఏదో సందేహం మనస్సులో కదలాడుతుండగా అందామె.

"ఎందుకిష్టపడరే ?! ... భేషుగ్గా ఇష్టపడతారు. మనమ్మాయికేం కొదవ? అందమా? చదువా ? దేన్లోనూ లోపించలేదు. ఇక కట్న కానుకలంటావా ? వాటి విషయం రంగనాథం ఎత్తనూలేదు. మనమూ మాట్లాడలేదు" అన్నారాయన భార్యనే చూస్తూ.

"అదికాదండీ ?! ... కట్నం విషయం మనమన్నా ముందే చెప్పేయవలసింది ?! ..."

భార్య మాటలకు చిర్నవ్వు నవ్వేడాయన.

"చూడు పార్వతీ! . ఆ రంగనాథం గురించి నీకు బాగా తెలీదు. వాడూ నేనూ కలిసి చదువుకున్నాం. ఆ రోజుల్లోకూడ ఈ కట్నాలన్నా, కానుకలన్నా, వాడికి ఒళ్ళుమంట. ఈ కట్న పిశాచిపై ఆరేడుగంటలసేపు ఏకధాటి మాట్లాడేసి కాలేజీలో, అందర్నీ ఠారెత్తించేవాడు. వాడిప్పుడు పెద్ద డాక్టరైనా, వాడి మనసు చిన్నమనసుగాదు, పెద్దమనసే ..."

భర్త మాటలు ఆమెకి రుచించలేదు. "మీరలా ఆలోచిస్తున్నారుగాని, అప్పటి రోజులు వేరు, యిప్పటి రోజులు వేరు. ఆయన మీకు ప్రాణస్నేహితులేగావచ్చు, కట్నం అంటే కోపమే రావచ్చు ... కాని ఆయన భార్య మాటేవిటి ? తన కొడుక్కు కట్నం తీసుకోకుండా పెళ్ళి చేసేందుకు ఆ తల్లి ఒప్పుకుంటుందా ??!..."

వెంకట్రావు మాష్టారు కాస్సేపు ఆలోచనలో పడే ప్రశ్నే అది... కాని వెంటనే నోరు విప్పేరు.

"చూడు పార్వతీ!... ఆవిడ నా దృష్టిలో చాల ఉత్తమురాలు. మంచి భావాలు ఉన్నస్త్రీ. అసలు వాళ్ళిద్దరూ ఒకే తరహా అభిప్రాయాలూ— అభిరుచులూ గల వాళ్ళు. కాలేజీ రోజుల్నుంచీ వాళ్ళు ప్రేమించుకోవడం... కట్న కానుకలకు వ్యతిరేకంగా పోరాడి పెళ్ళి చేసుకోవడం నేనెరుగుదును. ఆ భర్తకు అన్ని విధాలా తగిన భార్య. వాళ్ళకు మనమ్మాయి నచ్చిందని ఘంటాపథంగా చెప్పగలను. అంతే ఇంకేం ఆలోచించకు. ఏవన్నా ఆలోచించవలసి వస్తే, రంగనాథం ఉత్తరం ఎలానూ వ్రాస్తానన్నాడుగా... అది చూసేక మనం ఆలోచిద్దాం."

భార్య అంతరంగంలో పరవళ్ళు త్రొక్కే తీవ్రతను అప్పటికి అణగార్చి, వాతావరణాన్ని తేలిగ్గా మార్చేశేరాయన.

పార్వతమ్మగారు మరింకేమీ అనలేదు. "ఎలాజరగాలనుంటే, అలానే జరుగుతుంది. మనమెవళ్ళం మధ్య ? ? ..." అంటూ తనకు తానే సర్దిచెప్పకుని కూతురి గదిలోకి నడిచింది. వెంకట్రావు, పార్వతమ్మగారల కూతురు సంధ్య. బీ.యే. పాసయింది. 'బ్రతకలేక బడిపంతులు' అని అన్నది ఎవరోగాని, బ్రతకలేకనేగాదు, మరో మార్గాంతరం తోచని స్థితిలో చేతిలోని డిగ్రీ సర్టిఫికెట్ చూస్తూ సంవత్సరాల తరబడి నీళ్ళు నమలలేక, జీవన సంద్రంలోని, నిరుద్యోగ తుఫాన్ తాకిడిలో, అటు కదిలీ, యిటు కదిలీ, చివరకు బడిపంతులుగా రూపు దాల్చేసేరాయన. ఉన్న ఊళ్ళోనే కొంపా, తల్లీ, దండ్రీ మిగిల్చిపోయిన ఎకరం మాగాణీని అట్టేపెట్టుకుని జీవన నావకు గట్లు పడకుండ నెట్టుకువస్తున్నారు.

కాలేజీలో చదివేటప్పుడు రంగనాథంతో పరిచయం కలుగడం... నూరుమంది మూర్ఖుల స్నేహంకన్నా, బుద్ధిమంతుడైన ఒక్కడితో స్నేహం ఎంతోమంచిదని రుజువు పరుస్తున్నట్లుగానే యిద్దరూ ప్రాణస్నేహితులైపోయారు. అభిమానం – ఆప్యాయతా వున్నచోట అంతస్థుల విభేదాలు వుండవంటారు. రంగనాథానికీ, వెంకట్రావుకీ ఆస్థి, అంతస్థుల్లో తారతమ్యం ఎంతో వుంది. కాని వారిద్దరి మధ్యగల అభిమానం దగ్గరా, ఆప్యాయతలనడుమా, అంతస్థుల విలువలేదు.

వెంకట్రావు మాష్టారికి తెలుసు, రంగనాథం మనస్సెటువంటిదో ?! ... పైగా యిద్దరూ కలిసి వుండేటప్పుడే ఎన్నో బాసలు చేసుకున్నారు.

"మన ఇద్దరి స్నేహం ఏనాటికైనా, వియ్యం అందుకునేవరకూ నేను నిద్రపోను. మన అభిరుచులూ, ఆశయాలూ పోసి తయారు చేసుకుందాం మన పిల్లల్ని... వాళ్ళను కలిపి మన ఆశయాల బాటను సుస్థిరం చేద్దాం. పదిమందీ ఆ బాటమీదుగా పయనించేట్లు చేద్దాం..."

రంగనాథం ఈ మాటలంటున్నప్పుడు వెంకట్రావు శరీరం చిన్నగా స్పందించింది. కనుల వెంబడి ఆనందతరంగాల్లా కన్నీళ్ళు వచ్చేసేయి. ఆ ప్రాణస్నేహితుడి ఆప్యాయతకూ అభిమానానికీ చలించిపోయాడాయన.

* * *

"డాక్టర్ రంగనాథం, ఎం. డి. ఎఫ్. ఆర్. సి. యస్. లండన్."

అనే అక్షరాలున్న ఆ బోర్డు గేటు ముందుగా వ్రేలాడుతూ కనిపిస్తోంది. ఆ పెద్ద ఇంటికీ, గేటుకీ, మధ్య అశోకచెట్లు పొడవుగా, అందంగా పెరిగి ఆ యింటికో ప్రత్యేకమైన అందాన్నిస్తున్నాయి.

ఇంటిముందుకొచ్చి ఆగింది నీలిరంగు కారు. అందులోంచి ముందుగా దిగాడు డా. రంగనాథం. వెనకనే ఆయన భార్య తులసీదేవి. ఆ తరువాత

వాళ్ళబ్బాయి డా. వేణుగోపాల్ కూడ దిగేడు. వాళ్ళందరూ దిగినాక కారును యింటి ప్రక్కనే ఉన్న కారు షెడ్డులో వుంచేందుక్కోసం తీసుకుపోయాడు డ్రైవరు.

హాల్లోకి చేరగానే పనిమనిషి వచ్చి ముగ్గురికీ వేడి కాఫీ అందించింది. సరిగ్గా అప్పుడు ఆ హాల్లోని వాల్‌క్లాక్ అయిదు గంటలు కొట్టింది.

రాయవరం నుంచి కారులో విశాఖ చేరేందుకు రెండు గంటలు పట్టింది. కాఫీ త్రాగేక వేణుగోపాల్ తన గదిలోకి వెళ్ళిపోయాడు.

ఖాళీ చేసిన కప్పు టీపాయిమీద పెడుతూ భార్య, తులసీదేవి వంక చూసేరు రంగనాథం. ఆమె ఏదో ఆలోచిస్తోంది.

"తులసీ !!..."

ఆలోచనల కంతరాయం కలగడంతో చివ్వున భర్తవేపు చూసిందామె.

"ఆ సంబంధంమీద నీ యభిప్రాయం ఏమిటి ? ?..." సూటిగానే అడిగేరాయన.

ఒక్క క్షణకాలం తడబడింది తులసీదేవి.

భర్త ఈ ప్రశ్న రేపో, ఎల్లుండో వేస్తాడని, ఈలోగా జాగ్రత్తగా ఆలోచించి తన అభిప్రాయం, నిర్ణయం చెబుదామనుకుందావిడ. కాని, ఆ ప్రశ్నేదో యిప్పుడే అడగడంలో తడబాటు కలిగింది.

"చెప్పే అభిప్రాయం ఏమిటో, జాగ్రత్తగా ఆలోచించి నువ్వు చెప్తావన్న నమ్మకం నాకున్నది తులసీ !!"

మళ్ళీ మరో బ్రేకు.

మనస్సు అద్దంలోకి తననితాను మరోమారు చూసుకుందామె.

'ఫేస్ ఈజ్ ది యిండెక్స్ ఆఫ్ ది మైండ్...' తన ముఖంలో భావాలు భర్తకు తెలియనీయకుండా ఎంత జాగ్రత్త పడదామన్నా, ఈలోగానే స్టడీచేసి రంగనాథం జాగ్రత్తగా వేసిన ప్రశ్న అది.

ఓ విధంగా ఏ మానసిక వైద్యుడికీ అందని మనోభావాల్ని యిట్టే పసిగట్టే నేర్పూ, చాకచక్యం ఉన్న డాక్టర్ రంగనాథం, తన భార్య మనోభావాల్ని పైకితెచ్చి, తనముందు చెప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నాడు. ఆ ప్రయత్నంలో అతను సాధారణంగ యింతవరకూ ఓటమి ఎరగడు.

తులసీదేవి గొంతు విప్పింది చివరకు...

"మీరేమీ, అనుకోకుంటే నా అభిప్రాయం చెప్తాను." ముందుగా అంది తులసీదేవి.

"నువ్వు చెప్పిందాన్నిబట్టి వుంటుందది



తులసీ !! ఒక వ్యక్తిగురించో, లేక ఓ కుటుంబం గురించో అభిప్రాయం ఏర్పరచుకునేముందు చాల ఆలోచన అవసరం.'' స్థిరంగా పలికింది రంగనాథం గొంతు.

''అయితే... వినండి... ఈ సంబంధం నాకిష్టంలేదు ..!!''ఆగి భర్తవేపు చూసిందామె. రంగనాథం తొట్రుపాటు పడలేదు. నిదానంగానే ఉన్నాడు.

''ఎందుకో ఏవిటో చెప్తాను. అమ్మాయి విషయంలో నాకేమీ లోటుపాట్లు కన్పించలేదు. కాని, అదొక్కటే చాలదనుకుంటాను ఆమెనీ యింటి కోడలిగా తెచ్చుకుందుకు. ఆ కుటుంబం ఏమంత ఉన్న కుటుంబంగాదు. ఉండటానికి యిల్లూ, కొంత భూమి ఉన్నంతమాత్రాన వాళ్ళతో మనం వియ్యం అందాలనిలేదు. రేపు అబ్బాయి వాళ్ళ అల్లుడయితే ఏవివ్వగలరు ? వాడి సరదాలు ఏం తీర్చగలరు ? అందుకోసం, మనుషుల మంచిదనంకోసమే అయితే అంతకు మించిన వాళ్ళు కోకొల్లలీ పట్నంలో... అంచేత.. అంచేతనే నాకిష్టంలేదీ సంబంధం.''

చెప్పదలచుకున్న విషయం సూటిగా, చెప్పిందా తులసీదేవి. రంగనాథం భార్య వాదనకు తలవూపేడు. తిరిగి అన్నాడు.

''తులసీ !!...

ఈ సంబంధం చూడ్డానికి మనం వెళ్ళే ముందే నీకు చెప్పేను. ఆ వెంకట్రావుకూ,

# న్యాయం అందరికీ ఒక్కటే

నాకూ ఉన్న స్నేహం, అనురాగం ఎటువంటివో!! ఆ విషయం నికూ బాగానే తెలుసు. అప్పటి నా స్నేహితుడిగానేగాదు! ఒకప్పటి మా ఆశయాలకు, ఆదర్శాలకు రూపునివ్వాలనే నా ఉద్దేశం...

వాళ్ళు మన అబ్బాయికి ఏమీ యివ్వలేక పోయినా, అంతకుమించి వాళ్ళ మనస్సుల్లోని ప్రేమనూ, అభిమానాన్నీ, అనురాగాన్నీ పంచి యివ్వగలరు.''

చెప్తూ ఆగేరు రంగనాథం.

భర్తకు అడ్డొచ్చింది తులసీదేవి. ''మీరెప్పటివో ఆదర్శాలూ, ఆశయాలూ పట్టుక్కూర్చుంటానంటే నేనేం చెప్పగలను ?

మనబ్బాయి డాక్టరు. ఈ సంఘంలో ఓ గౌరవప్రదమైన మనిషి. కట్నం కానుకలువద్దనీ, అవేవీ లేకుండ వాడి పెళ్ళి జరిపిస్తే వాడి విలువా, పరపతీ, చేచేతులారా పాడుచేసినట్లవుతాం! ... బిడ్డ గౌరవంతోపాటు వాడి పరువూ, మర్యాదా కాపాడుకోవలసిన మనుషులం మనం. కట్నం లేందే ఈ సంబంధం నాకిష్టంలేదు.'' ఆవేశంగా అంది తులసీదేవి.

ఆ మాటలకు నిరుత్తరుడై పోయాడు డా. రంగనాథం

''తులసీ !! నువ్వేనా ఈ మాటలంటున్నది ? కట్నం కానుకలనే వాటిని చీల్చిచెండాడిన నీవు, అవే అభిప్రాయాలతో వున్న నన్ను కానీ కట్నంలేకుండా ప్రేమించి పెళ్లిచేసుకోలేవా?!... అప్పుడు మనిద్దరిలో లేని ఈ ప్రశ్నకు, యిప్పుడు మాత్రం ఎందుకు తావియ్యాలీ ??!''

బాధ మిళితమైన స్వరంతో పలికేడు ఆయన. తులసీదేవి మాట్లాడలేదు. క్షణం మౌనంగా చూస్తూ ఉండిపోయింది.

రంగనాథం ఏదో నిశ్చయానికొచ్చినట్లుగా తలవూపేడు.

''ఆల్‌రైట్ తులసీ !! ... నీ మాటనే తీసుకుంటాను ... మన ఆస్తి ! అంతస్థు తాహత్తుకు తగిన సంబంధం నువ్వే తీసుకురా !! కట్నం నీ ఇష్టంవచ్చినన్ని లక్షలు పుచ్చుకో ... ఇక ఈ విషయంలో నేను వాదించేది ఏమీలేదు. రేపే వాళ్లకు ఉత్తరం వ్రాస్తాను.'' అంటూ చివాల్న లేచి తన రూములోకి చొరబడి తలుపులు వేసేడు విసురుగా.

* * *

'పోస్ట్' అన్న కేక విని గబగబా వీధిలోకి వచ్చేరు వెంకట్రావ్ మాష్టారు. ఆయన వెనకనే అర్ధాంగి పార్వతమ్మగారుకూడ వచ్చింది.

పోష్టుమేన్ అందించిన ఉత్తరం తీసుకుని లోపలకు వచ్చేరాయన.

''ఎక్కడినుంచండీ ఉత్తరం?...''ఆత్రుతగా అందామె.

''ఎక్కడినుంచోనా ? ... మా రంగనాథం


66%

మీ పెట్టుబడిపై
66 శాతం రాబడి

మా లార్సవిన్ మూడేళ్ల క్యాష్ సర్టిఫికేట్లు కొనండి.
మీ రూ 600 డిపాజిట్ కు రు. 1000 తీసుకొండి.

మా వివిధ పథకాల వివరాల కోసం ఈ కూపను
నింపి, క్రింది చిరునామాకు నేడే పంపండి.

Larsvin Finance
315, 'Chandralok', Sarojini Devi Road Secunderabad 500 003

Name: ____________________

Address: ____________________

____________________

Larsvin

| | ఫోను | | ఫోను | | ఫోను |
|---|---|---|---|---|---|
| విజయవాడ | 61473 | విశాఖపట్నం | 66366 | గుంటూరు | 23439 |
| ఒంగోలు | 2737 | నెల్లూరు | 4284 | తెనాలి | 3774 |

Ansari & Mohité 83 2

మంచి. వెళ్లిన వెంటనే పురోహితుణ్ణి అడిగి ఉత్తరం వ్రాస్తానన్నాడుగా !! మరిచిపోయావా!'' అన్నారాయన.

నిజానికి ఆడపిల్లకు పెళ్లిచూపులు తతంగం పూర్తయినాక, వరుడు తల్లిదండ్రులు వెళ్లేక ఏ సంగతీ వ్రాస్తామంటే, ఆ సంగతేదో ఉత్తరం తెచ్చేదాకా ఆడపిల్ల తల్లిదండ్రులకు క్షణ క్షణం ఆత్రం, ప్రతిరోజూ బెంగ, ఆ తర్వాత...కళ్లు కాయలు కావేలా పోస్టుమెన్ కోసం ఎదురు చూపులు.

ఉత్తరం ఆసాంతం చదివేరాయన.

''ఏం వ్రాసారండీ?...'' ఇక ఉండబట్టలేక అంది పార్వతమ్మగారు.

''ఏ విషయమూ ఇందులో వ్రాయలేదే వాడు !... అర్జంట్‌గా ఓ నెలరోజులపాటు మెడికల్ కాన్ఫరెన్స్‌కు బొంబాయి వెళ్తున్నాను —అట్నుంచి రాగానే వెంటనే ఏ వి ష య మూ వ్రాస్తానూ అని వ్రాసేడు. అంతవరకూ మనల్ని ఆత్రత పడవద్దూ అని వ్రాసేడు...''

అన్నారు వెంకట్రావు మాష్టారు.

ఆమె ఓసారి గాఢంగా నిట్టూర్పు వదిలింది.

''నాకు మొదట్నించీ అనుమానంగానే ఉందండీ !! మీరు నా మాటను కొట్టిపారేశేరు.. ఆయనకు మనసులో ఎంతఉన్నా, ఆవిడ ఈ సంబంధం ఒప్పుకోరని అనుకుంటున్నాను. ఏదో జరిగింటుంది. యింకేం వ్రాయలేక యిలా వ్రాసేరు...'' బాధగా అంది పార్వతమ్మగారు.

''ఛ...ఛ... అదేమీగాదు. వాడు నిజంగానే బొంబాయి వెళ్ళివుంటాడు. రంగనాథం మనసు నాకు బాగా తెలుసు. పోనీలే! ఓ నెలరోజులేగా!! ఆగిచూద్దాం...'' భార్యకు సమాధానంచెప్పి మరేదో ఆలోచనలో పడ్డారాయన.

పార్వతమ్మగారు లోపలకు వెళ్ళిపోయింది.

* * *

తోటి హౌస్ సర్జన్స్‌తో ఏదో బాతాఖానీ కొట్టుకుంటూ. చేతిలోని స్టెత్ స్కోప్‌ను విలాసంగా ఊపుకుంటూ వస్తున్న డాక్టర్ వేణుగోపాల్ సరిగ్గా కే. జీ. హెచ్. అవుట్‌గేట్ సమీపంలోనికి రాగానే ఒక్కసారిగా ఎవరో వెనక నుంచి త్రోసినట్లయి ముందుకు తూలిపడ్డాడు. చేతిలోని స్టెత్‌స్కోప్ దూరంగా ఎగిరిపడింది. కళ్ళు తిరిగిన మనిషిలా అయిపోయి నిలువుగా కూలిపోయాడు అక్కడికక్కడే...

''అరెరె ! వేణూ ఏం జరిగింది ?'' మిత్రులంతా కంగారుగా వచ్చి పరామర్శలు చేయసాగేరు. వేణుగోపాల్ ఏమీ మాట్లాడలేదు. నిర్వికారంగా చూస్తూండిపోయాడు. ఇంతలో మరో స్నేహితుడు గబగబా పరిగెత్తి వార్డు రౌండ్స్‌లో ఉన్న డాక్టర్ రంగనాథంగార్కి ఈ విషయం తెలియజేయడం, ఆయన ఆఘమేఘాల మీద నిముష మాత్రంలో అక్కడకు చేరిపోవడం అనుకోకుండా జరిగిపోయింది.

నలుగురూ కలిసి వేణుగోపాల్‌ను లోపలకు తీసుకుపోయారు. అందర్నీ బయటనే ఉంచి వేణుగోపాల్‌ను చెకప్ చేయడం మొదలుపెట్టేరాయన.

బయటున్న మిత్రులకు కంగారు అధికమైంది.

ఏం జరిగిందో ఏమయిందో ఎవరికీ బోధపడలేదు.

ఉన్నట్లుండి అలా విరుచుకుపడిపోవడంతో తలా ఓ రకంగా కామెంట్ చేయసాగేరు.

ఓ అర్ధగంట పరీక్షానంతరం గదిలోంచి బయటకు వచ్చేరు రంగనాథం. తిన్నగా తన రూమ్‌లోకి చొరపడి టెలిఫోన్ ఎత్తి భార్యకు డయిల్‌చేసేరు. తులసీదేవి ఫోన్ అందుకుంది.

వేణుగోపాల్ పరిస్థితిని మూడు ముక్కల్లో చెప్పి, తను ఇంటికిరావడం ఆలస్యం అవుతుందని, మరేం గాబరాపడద్దని చెప్పేరాయన.

తులసీదేవిలో కంగారు, బెంగ అధికం అయింది. కొడుకు అలా పడిపోవడం ఆ తల్లి మనసుకు పెద్ద షాక్‌లా అయిపోయింది.

కే. జీ. హెచ్.కు వెళ్ళి కొడుకును చూసి వద్దామంటే భర్త ఏమంటాడో నన్న భయం ఆమెలో తొంగిచూసింది.

ఆ రాత్రి రంగనాథం యింటికొచ్చేవరకూ ఎదురుచూసింది తులసి !

రంగనాథంగారు భార్యను పిలిచేరు. ఆమె యింకా వెక్కిళ్ళమధ్యనే ఉంది. భర్త చెప్పిన విషయం వింటే ఏ కన్నతల్లికి గుండె పగిలిపోదు? నవమాసాలు మోసి కని, పెంచీ, పెద్దవాణ్ణిచేసి, కనిపెంచిన కన్నకొడుక్కు కాన్సర్ సోకిందన్న భయంకరవార్త ఆ తల్లిని మరంత కృంగదీసింది.

రంగనాథం ముఖంలో నెత్తురు చుక్కలేదు. భార్య స్థితిని చూసి ఆందోళన పడిపోయాడు. అయినా ధైర్యం తెచ్చుకుంటూ దుఃఖం దిగమింగుకుంటూ ఆమెను ఓదార్చసాగేడు

''మరేం కంగారు పడకు తులసీ ! ! ... ఎంత ఖర్చయినా ఫరవాలేదు. విదేశ వైద్యుల్ని రప్పిస్తాను. వేణుకు బాగుచేయిస్తాను. నామాట నమ్ము !! మరేం దిగులు పడవద్దు.'' ఊరడిస్తున్నాడేగానీ, అతని మనస్సంతా కూడ గందరగోళంగానే ఉంది.

''ఏమండీ !! ఏమిటీ ఘోరం ? మన ఇంటా — వంటాలేని ఈ భయంకర వ్యాధీ అబ్బాయికెలాసోకింది ? ? ... ఏ చెడు అలవాటూ లేని మన వేణుకీవ్యాధి ఎలా అంకురించింది?...''

కుమిలి కుమిలి ఏడుస్తున్న భార్యను మరేమీ అనలేక ఊరకుండి పోయాడు డాక్టర్ రంగనాథం.

* * *

ఆ రోజు ఉదయాన్నే హాస్పిటల్‌కు బయల్దేరబోతున్న భర్తను ఆపింది తులసీదేవి.

రాత్రంతా ఆమె మనస్సును దొలచిన సందేహాలు భర్తతో మాట్లాడి తీర్చుకోవాలన్న నిశ్చయానికొచ్చిందామె.

''ఏమండీ ! ...


ఆగి షర్టుమీద 'టై' సెట్ చేసుకుంటూ భార్యవంక చూసేడాయన.

''అబ్బాయి వేణుకొచ్చిన ఈ పరిస్థితిగురించి అందరకి తెలుసునంటూరా ? !! ''

''ఎవ్వరికీ యింకా తెలీదు తులసీ !! నీర్సం చేసిందనేగానీ, భయంకరమైన బ్లడ్ కాన్సర్ సోకిందన్న నిజం ఎవరికీ తెలీదు.'' ఎటో చూస్తూ అన్నాడాయన.

హమ్మయ్య ఫరవాలేదనుకుంటూ గుండెల మీద చెయ్యివేసుకుని నిట్టూర్చింది తులసీదేవి.

''ఇలాటి కొన్ని వ్యాధులు పెళ్ళయితే తగ్గిపోతాయని ఎక్కడో చదివానండీ !! అదీగాక యింకా మొదటి దశలోనే వుందన్నారుగా మీరు. ఈ సమయంలో ఆ పెళ్ళి చేసేస్తే చేసుకున్న దాని అదృష్టం బాగుంటే పూర్తిగా నయం






సాహితీ సాంస్కృతికసంస్థ 'ఊర్వశి' తృతీయ వార్షికోత్సవం హైదరాబాదులోని త్యాగరాజ గానసభలో ఇటీవల జరిగిన సందర్భంలో వేదికపై ఉన్న సమాచారశాఖ మంత్రి శ్రీ చేగొండి హరిరామ జోగయ్య, అధికార భాషా సంఘం అధ్యక్షుడు డా. సి. నారాయణరెడ్డి, శ్రీ వై. కామేశ్వరరావు (బాలల అకాడెమీ), శ్రీ పి. భద్రవ్రత (టి. వి. డైరెక్టరు) గార్లని చిత్రంలో చూడవచ్చు.

---

గావచ్చునంటారు... అందుకని...'' నసిగింది తులసీదేవి.

భార్య ఆంతర్యం బోధపడింది రంగనాథంగార్కి.

''తులసీ !!...'' బాధగా అన్నారాయన.

''నీ ఉద్దేశం నా కర్థం అయింది. ఆ పెళ్ళేదో జేసేస్తే జబ్బు నయంగావచ్చునని నీ ఆశ. కాదన్ను. కాని ... ఎట్సొంచి ఏమైనా అనక వాడిని కట్టుకున్న స్త్రీ జీవితం ఎడారి పాలుగావలసిందేగదా ?! ... సాటి స్త్రీ జీవితం గుఱించి ఆలోచించలేని నీ బుద్ధిమాంద్యానికి విచారిస్తున్నాను ... ''

చిన్న కోపంతో అన్నారాయన.

తులసీదేవి కనుకొలకుల నిండుగా కన్నీళ్ళు. ఆమె అంతరంగంలో అగ్నిపర్వతాలు పగుల్తున్నాయి. మంచు సుడిగుండాలు సుళ్ళు తిరుగుతున్నాయి. బేలగా భర్త ముఖంలోకి చూసింది.

డా. రంగనాథం ఎటో చూస్తున్నారు.

కాస్సేపు ఊరుకున్నాక అన్నారు. ''తులసీ!! నీ ఇష్టం వచ్చినట్లే పోనీ చేసుకో అందామన్నా అలా అనలేని అశక్తుణ్ణి. వాడికిప్పుడు పెళ్ళిచేసి మరో స్త్రీ గొంతుకు ఉరిత్రాడు బిగించలేను. సారీ ! తులసీ ! సారీ !!'' తులసీదేవి ఆగలేదింక.

''అది కాదండీ !! పెళ్ళిచేస్తే కొన్ని తగ్గుతాయని మీకు తెలుసుగదా !! ఏమో ఆ భగవంతుడు కనికరిస్తే అలానే జరగొచ్చును. నాకా మాత్రం నమ్మకం ఉంది.''

మళ్ళీ అందామె. భార్యవంక చూసి నిట్టూర్చారాయన ''సరే ! తులసీ !! నీ మాటనే తీసుకుంటాను. అలాగే చెయ్యి. నీకు నచ్చిన సంబంధం సెటిల్ చెయ్యి మన వేణుకు. ఆ తరువాత వాళ్ళ అదృష్టం !! ... ''

# న్యాయం అందరికీ ఒక్కటే

అంటూ చరచరా బయటకు వచ్చి కారు తీసేరాయన ఆఫీసుకు వెళ్ళిపోదామన్న ఉద్దేశ్యంతో ...

*　　*　　*

''డాడీ !!...''

బెడ్‌మీద నుంచి లేచి తండ్రిని పిలిచేడు డా. వేణుగోపాల్ ! రంగనాథం వచ్చేరు వేణుగోపాల్ బెడ్ దగ్గరికి.

అదో ప్రత్యేకమైన గది. నిజానికి ఎమర్జన్సీ గది ! ... వేణుగోపాల్ నీరసపడిపోవడంతో ముందుగా అవీ, ఇవీ టెస్ట్‌లు జరిపించి, ఆ గదిలో బెడ్ ఎలాట్‌చేసి రోజూ ప్రత్యేకంగా చూడ్డం సాగించారాయన.

''మమ్మీకి యింకా అలా నిజం చెప్పకుండా దాచడం బాగులేదేమోనండీ !! నా కెందుకో మనిద్దరం కలిసి మమ్మీని ఆటపట్టిస్తున్నామేమోననిపిస్తోంది. ఈరోజు ఎలాగైనా మమ్మీని చూచి నిజం చెప్పెయ్యాలనివుంది నాకు ... ''

గాద్గదికంగా అన్నాడు డాక్టర్ వేణుగోపాల్.

రంగనాథం చిర్నవ్వు నవ్వేరు.

''డోంట్‌వర్రీ వేణూ !! మమ్మీకి చెప్పవలసినరోజు నిజంగా వచ్చేస్తోంది. అప్పుడు తప్పక చెబుదాం ! నాకు మాత్రం సరదాగా ఉందనుకున్నావా ?! నువ్వేం ఆ విషయమై ఆలోచించకు. అంతా నాకు వదిలేయ్ !!''

రంగనాథం బరోశా ఇచ్చేడు వేణుకు.

వేణుగోపాల్ మరేమీ మాట్లాడలేదు కాస్సేపు. క్షణం ఆగి మళ్ళీ అన్నాడు.

''పోనీ, నన్ను చెప్పెయ్యనంటారా ? ఆ సంధ్యను తప్ప వేరే ఎవర్నీ వివాహం చేసుకోననీ ...మమ్మీ నా మాట ఒప్పుకోవచ్చు...'' ఎక్కడో ఏదో ఆశ తళుక్కుమనగా అన్నాడతను.

''వేణూ !! ప్లీజ్ వెయిట్ ఫర్ సమ్ టైమ్ !! నువ్వే చెబుదువుగాని. మమ్మీని ఎదురుపెట్టి నిన్నే అడుగుతాను ... సంధ్యను చేసుకుంటానని చెప్పేద్దువుగాని. ఆ తరువాత మిగతా విషయాలు నాకు వదిలెయ్ !!''

వేణుగోపాల్ ఆ మాటలకు ఎంతో సంతోషపడ్డాడు. మరో పదినిముషాలు అక్కడే వుండి బయటకు వచ్చేసేడు రంగనాథం.

*　　*　　*

పోస్ట్‌మన్ అందించిన ఉత్తరం చదివి ఎగిరిగంతేసేడు వెంకట్రావుగారు. సంతోషంతో భార్య పార్వతమ్మను కేకవేసేడు.

ఏమయిందంటూ గబగబా బయటకు వచ్చిందావిడ !

''నేను చెప్పలేదూ ?!... మా రంగనాథం మనస్సెటువంటిదో !! ఇదిగో ఈ ఉత్తరం వ్రాసేడు ...''

''ఏమని వ్రాసేరో, ఏవిటుందో ఆ ఉత్తరంలో చెప్పకుండా మీలో మీరే అలా సంతోషపడిపోతుంటే నాకేం తెలుస్తుందీ ?! ... కాస్త చెప్పండి. మీ ఆనందంలో నేనూ భాగం పంచుకుంటాను మరి !!'' అందావిడ.

''ఏమని వ్రాస్తాడే...నేను చెప్పలేదూ ?... అదే వ్రాసేడు. అబ్బాయికీ, వాడితల్లికీ పిల్ల నచ్చిందీ, ఫలానా తారీఖున నిశ్చయ తాంబూలాలు పుచ్చుకుందుకు బయలుదేరివస్తున్నామూ'' అని వ్రాసేడు.

పార్వతమ్మగారు మనస్సంతా ఆనందం, సంతోషం నిండిపోయింది. తమ కన్నకూతురుకు పెద్దింటి సంబంధం నిశ్చయమైనందుకు. ఆ కన్న మనసుకు అంతకంటే ఆనందం మరేముంటుంది ?! ...

''నిజంగా వాళ్ళు మనమ్మాయిని తమ కోడలుగా చేసుకుందుకు ఒప్పుకున్నారంటావా?!'' ఇంకా ఎక్కడో రగుల్తోన్న సందేహం ఆమెనా ప్రశ్న వేయించింది.

''నీ సందేహం బాగానేవుందోయ్ !! ఎదురగా వాళ్ళ ఉత్తరం వుంచుకుని ప్రశ్నలు వేస్తుంటే నాకు నవ్వొస్తుంది నిన్ను చూసి.

ఆ రంగనాథం మామూలు మనిషిలా, గంటకో మాట మార్చేసే వాడనుకున్నావా ? మాటన్నాడంటే అది జరిగి తీరవలసిందే...''

స్నేహితుడిపైన తనకుగల నమ్మకాన్నంతా భార్యముందు ఏకరువు పెట్టేడు వెంకట్రావు మాష్టారు. పార్వతమ్మగారు శ్రద్ధగా వినసాగిందవన్నీ...

*　　*　　*

ఆ రోజు వేణుగోపాల్‌ను ఇంటికి తీసుకొచ్చేసేరు రంగనాథంగారు. ఈనాల్రోజులూ కొడుకును సరిగా చూచుకోకపోవడంతో ముఖం వాచినట్లుగా తనివితీరా చూసుకుంది తులసీదేవి

బులుసు వేంకట రమణయ్య



# జూదంలో న్యాయం

వేట, జూదం – ఈ రెండూ సప్త వ్యసనాలలో చేరినవే. అయినా, అవి క్షత్రియులకు తప్పనిసరి అయినవి. పూర్వ కాలంలో రాజులు వేటకు వెళ్లేవారు. జూదం ఆడేవారు. వేటలో అడవిలోని క్రూరమృగాలను సంహరించడంవల్ల పరిసర గ్రామాలలోని జనులకు వాటి ఉపద్రవం లేకుండా ఉండేది. వినోదార్థమై జూదం ఆడేవారు. ఆ జూదంలో మోసం జరిగేటప్పుడు మాత్రం చిక్కులు కలిగేవి. హరిశ్చంద్రుడూ, ధర్మరాజు రాజ్యాలు కోలుపోయి నానా కష్టాలు పడడానికి కపట ద్యూతమే కారణం. జూదం న్యాయంగా జరిగినప్పుడే, అది వినోదాన్ని కలిగిస్తుంది. గెలుపోటములు పేరుకు మాత్రమే ఉంటాయి. ఎవ్వరికీ హానీ కలగదు. న్యాయమైన అక్షక్రీడను గురించి ఒకగాథ నిరంకుశోపాఖ్యానంలో ఉన్నది.

నిరంకుశుడు పేరు పడిన విద్వత్కుటుంబంలో జన్మించి గొప్ప విద్వాంసుడయినా, విధివశం వల్ల వేశ్యాలోలుడై వారికోసం విపరీతంగా ధనం వ్యయం చేసేవాడు. డబ్బులేకపోతే దొంగిలించి, జూదమాడి ధనం సంపాదించి వేశ్యల కిచ్చేవాడు. వేశ్యాగృహంలోనే ఉండిపోయేవాడు; అతని సర్వస్వాన్నీ దోచుకొన్న పిదప ఒక వేశ్యమాత అతణ్ణి తరిమి వెయ్యగా విచారంతో ఊరు విడిచి పోయి పోయి, ఒక అడవిని ప్రవేశించాడు. అక్కడ అతనికి ఒక శివలింగం కానవచ్చింది. పరిస్థితులు ఇలా మారినా, వాని బుద్ధి మారలేదు. జూదమాడాలని బుద్ధి పుట్టింది. అక్కడ మరెవ్వరూ లేనందున, ఆ శివలింగంతోనే జూదమాడ నిశ్చయించి కొంగున కట్టిన పాచికలను విప్పి ఆ శివుని ముందు పడవేసి, తనతో జూదమాడవలెనని ఆ దేవుని కోరాడు.

"నువ్వు పలకకపోయినా సరే! నేను జూదమాడి తీరుతాను. నన్ను జయించడం ఎవ్వరికీ సాధ్యం కాదు. మొదట నా ఆట ఆడి, ఆ తర్వాత నీ ఆట కూడా నేనే ఆడుతాను. న్యాయంగానే ఆడుతాను. నీవు ఓడిపోయినట్లయితే, ఇంద్రునితో చెప్పి రంభను నా వద్దకు పంపేటట్లు చెయ్యాలి. నాకు మరేమీ అక్కరలేదు" అని ఆ లింగం ఎదుటనే అక్షక్రీడను ప్రారంభించాడు. మొదట తన పందెం ఆడి తర్వాత శివుని ఆట న్యాయంగానే ఆడేవాడు. తుదకు ఆటలో తానే గెలిచాడు. "రంభను అప్పగించు" అంటూ తన అంగవస్త్రాన్ని శివలింగానికి చుట్టి లాగసాగాడు.

నిరంకుశుడు మౌర్ఖ్యంగా ప్రవర్తించినా, అతని ధైర్యసాహసాలను, ఆటలోని నేర్పును మెచ్చుకొని శివుడు ప్రత్యక్షమైనాడు. దీనికి ఆశ్చర్యపడుతూ, ఇంద్రాదులు కూడా అక్కడికి వచ్చారు. ఇది చూచి నిరంకుశుడు దిగ్భ్రాంతి పడి, శివుని కాళ్లపైపడి, తన అపరాధాన్ని క్షమించాలని వేడుకొన్నాడు. ఆ దేవుడు వరం కోరమనగా, "నాకు నీ సాన్నిధ్యం తప్ప మరేమీ అక్కర్లే"దన్నాడు. "పందెం ప్రకారం రంభను నీ వద్దకు పంపుతాను"అని నిరంకుశుని వద్దకు రంభను పంపాలని ఇంద్రునికి ఆదేశమిచ్చాడు. నిరంకుశుడు వద్దన్నా శివుడు "నీకు ఋణపడి ఉండలేను" అంటూ చివరకు సమ్మతింపజేశాడు. నిరంకుశుడు కొద్దిరోజులపాటు రంభతో సుఖంగా కాలంగడిపి, పిదప శంకరుని సాన్నిధ్యం చేరుకున్నాడు. నిరంకుశుడు జూదమాడినా, అందులో న్యాయం తప్పనందున మహేశ్వరుని అనుగ్రహానికి పాత్రుడైనాడు. ★

---

అయినా ఆమె హృదయంలో ఎక్కడో తీరని అశాంతి. మనస్సు అరలలో కొడుకు బ్రతుకు మీద సడలిపోతున్న ఆశ. నిరాస గుప్పిట్లో గింజుకులాడుతున్న మనస్సును కాస్సేపు అదిమింది.

"తులసీ !! ..."

తలెత్తి భర్త వంక చూసింది తులసీదేవి.

"ఏదో సంబంధం చూస్తానన్నావుగా !! ఏవయ్యింది నీ అన్వేషణ ? "

తులసీదేవి అయోమయంగా భర్తవేపు చూసింది.

భార్యవేపే రెప్పవాల్చకుండా చూడసాగేరు రంగనాథం. ఆ తరువాత కొడుకు వేణుగోపాల్ వంక సాభిప్రాయంగా చూసేరు. ఆ చూపును అర్థం చేసుకున్నాడు వేణుగోపాల్.

"సంబంధం ఏవిటి నాన్నగారు ?" ప్రశ్నించాడు.

"ఏంలేదు వేణూ! మీ అమ్మ నీకు అర్జంట్‌గా పెళ్లిసంబంధం చూస్తానంది. నీకు పెళ్లి చేయాల్సిన బాధ్యత మాకుందిగా!!..." అన్నారాయన.

వేణుగోపాల్ తల్లివంక చూసేడు.

"నాకు వేరే సంబంధాలేవీ చూడకండి

## న్యాయం అందరికీ ఒక్కటే

డాడీ !!... ఆ మధ్య చూసేంగదా !! ఆ టీచరు ...ఆ అమ్మాయిని మాట్లాడేసెయ్యండి. నాకూ ఇష్టమైందా అమ్మాయి..." నేలచూపులు చూస్తూ అన్నాడు వేణుగోపాల్.

"అదిగాదు వేణూ!!... మంచి సంబంధం, సొసైటీలో నీ పరువూ, హోదా నిలబడే లక్షల సంబంధం చూస్తానంది మీ అమ్మ !! అందుకే ఆ టీచర్‌గారి అమ్మాయి విషయం డ్రాప్ చేసేసేం..."

వేణుగోపాల్ ఏదో అనబోయాడు. తులసీదేవి అడ్డుపడింది "ఏమీ డ్రాప్ చెయ్యలేదు వేణూ !!...ఆ సంబంధం నాకూ ఇష్టమైంది. నీ ఇష్టమే నా ఇష్టం కూడా !! వచ్చేనెలలోనే ముహూర్తం పెట్టించి ఆ అమ్మాయితోనే నీ పెళ్లి జరిపిస్తాం !! నువ్వేం దిగులు పెట్టుకోవద్దు."

రంగనాథం ఏదోఅనబోయాడు. ఆపిందామె.

"మీరు ఊరుకోండి ... ఇలారండి !! " బయటకు లాక్కొచ్చింది భర్తను.

"అదికాదు తులసీ!! ఆ సంబంధం వద్దని అనుకున్నాంగా ! మళ్ళీ యిదేవిటి?" రంగనాథం ఏదో సందేహంతో అన్నారు భార్యనే చూస్తూ.

"ఇప్పుడేం అనకండి !! వాడు ఇష్టపడితే అదే చాల్ను. పైగా మన వేణు విషయం తెలిస్తే అసలీ జన్మకే వాడి పెళ్ళిగాదు. ఏమో ఆ పిల్ల అదృష్టం బాగుంటే వేణు ఈ భయంకర వ్యాధి నుంచి విముక్తుడుగావచ్చుగా !! ..."

"ఇదేం న్యాయం తులసీ!! న్యాయం అందరికీ ఒక్కటే !! చూస్తూ చూస్తూ, నా ప్రాణ స్నేహితుడి ఒక్కగానొక్క బిడ్డ గొంతు కోయలేను."

బాధ మిళితమైన స్వరంతో పలికేడు రంగనాథం. తులసీదేవి ఊర్కోలేదు.

"మీరు ఊరుకోండి !! నా కొడుకు సుఖ సంతోషాలు నాకు గావలసింది. ఏం జరిగినా, ఎలా జరిగినా అదంతా అదృష్టంమీద ఆధారపడి వుంది. మీరు కాదనకండి. రేపే పురోహితుణ్ణి కలిసి ముహూర్తం పెట్టించండి. ఆ పిల్ల తండ్రికి వ్రాయండి ..." అంటూ చరచరా వేణుగోపాల్ వున్న గదిలోకి వచ్చిందామె.

రంగనాథం ఒక్కసారిగా సంతోషంతో నిట్టూర్చాడు.

"థాంక్స్ డాడీ !! చాల శ్రమ తీసుకున్నారు ..." అంటూ తండ్రి చెవిలో చెప్పివెళ్ళిపోయిన వేణుగోపాల్ మాటల్ని హడావుడిలో తులసీదేవి గమనించనేలేదు. ★